

| | | | |
|---|---|---|---|
| కాండం తొలుచు పురుగు | ఈ పురుగు ఆశించి నపుడు మొవ్వ చనిపోయి తెల్ల కంకి వస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లార్వాలు మరియు ఎర్రటి కుళ్ళి పోయిన కణజాలం కనిపిస్తుంది. | ఈ పురుగు పంట 30 రోజుల దశ నుండి పంట కోసే దశ వరకు ఆశిస్తుంది. | విత్తిన 25 మరియు 35 రోజుల దశలో ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను కాండము సుడులలో వేయాలి. |
| కంకి నల్లి | కంకిలో గింజలు నిండే దశ సమయాన ఈ పురుగులు రసం పీల్చడం వలన, గింజలు పూర్తిగా నిండకుండా నల్లగా మారుతాయి. | ఆలస్యంగా విత్తినపుడు లేదా పైరు గింజ కట్టే దశలో ఎక్కువ రోజులు బెట్టవస్తే ఈ పురుగు ఆశిస్తుంది. | ఎకరాకు మలాథియాన్ 5D శాతం 8 కిలోల పొడి మందును కంకుల మీద చల్లాలి. |
| గింజ బూజు తెగులు | గింజలపై నల్లని బూజు పెరుగుదల కనిపిస్తుంది. | పూత మరియు గింజ కట్టే దశలో అధిక వర్షాలు పడినపుడు ఈ తెగులు ఆశిస్తుంది. | తెగులు ఆశించే పరి స్థితుల్లో ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి గింజ ఏర్పడే దశలో పిచికారి చేయాలి. |

**పంటకోత :** కంకి క్రింది వరుసలో ఉన్న గింజలు ఆకుపచ్చ రంగు నుండి తెల్లగా మారి గింజలోనున్న పాలు ఎండిపోయి పిండిగా మారినపుడు మరియు గింజ క్రింది భాగాన నల్లటి చార ఏర్పడిన తర్వాత పంట కోయాలి. గింజల్లో తేమ 9-10 శాతం ఉండేలా ఎండబెట్టుకొని తర్వాత గోనె సంచుల్లో నింపాలి.

**జొన్నలో అధిక దిగుబడులు సాధించుటకు ముఖ్య సూచనలు :**

- వానాకాలంలో జొన్నను జూన్ 1 నుండి జూన్ 30 లోపు విత్తుకోవాలి.
- విత్తే ముందు కిలో విత్తనానికి 3 గ్రా. థయోమెథాక్సామ్ లేదా 12 మి.లీ.
- ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేయాలి.
- వానాకాలంలో అధిక చొప్ప ఒక మోస్తరు గింజ దిగుబడినిచ్చే రకాలను, యాసంగిలో అధిక గింజ దిగుబడినిచ్చే రకాలను ఎన్నుకోవాలి. పంట 30-35 రోజుల దశలో వత్తుగా ఉన్న మొక్కలను తీసివేసి ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను మొక్కల కాండం సుడులలో వేయాలి.
- గింజ బూజు తెగులు ఆశించే పరిస్థితులలో ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి కంకులపై పిచికారి చేయాలి.



ఆధారం :

**వి. రాజేంద్ర కుమార్**
సస్యరక్షణ విభాగం

**డా॥ జి. భవాని**
వ్యవసాయ విస్తరణ విభాగం



ప్రచురణ :

**డా॥ దాదాసాహెబ్ త్రయంబక్ కొగారె**
సీనియర్ శాస్త్రవేత్త & హెడ్
యూత్ ఫర్ యాక్షన్ కృషి విజ్ఞాన కేంద్రం, మహబూబ్‌నగర్-I
(రెఫరేన్స్ : భారతీయ చిరుధాన్యల పరిశోధన సంస్థ
& ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం)
హైద్రాబాద్.


# జొన్న సాగుకు మేలైన యాజమాన్య పద్ధతులు




వివరాలకు సంప్రదించండి :
యూత్ ఫర్ యాక్షన్
కృషి విజ్ఞాన కేంద్రం, మహబూబ్‌నగర్-I
మదనాపురం, వనపర్తి జిల్లా, తెలంగాణ. Pin : 509 110, Cell : 9581262296
Email : kvk_mahaboobnagar@yahoo.co.in website : www.yfakvkmahabubnagar.org

తెలంగాణ రాష్ట్రంలో మెట్ట వ్యవసాయంలో వర్షాధారంగా మరియు యాసంగిలో ఆరుతడి పంటగా జొన్నను సాగుచేస్తారు.

మన రాష్ట్రంలో ప్రధానంగా మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, మెదక్ మరియు రంగారెడ్డి జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో సాగు చేయబడుతున్న పంట ఇది. తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రదేశాలలో వాతావరణంలోని మార్పులను తట్టుకుని కనీస దిగుబడినిచ్చే పంట.




**అనువైన రకాలు :** జొన్న పంట సాగు చేసేటప్పుడు తేమను నిలుపుకునే బరువైన నేలలు లేదా ఒకట్రెండు తడులు ఇచ్చే సదుపాయం ఉంటే హైబ్రిడ్‌లను ఎంచుకొని అధిక దిగుబడులు సాధించుకొవచ్చు. తేలిక పాటి నేలల్లో సూటి రకాలను ఎంచుకోవడం శ్రేయస్కరం.

| రకము / హైబ్రిడ్ | పంట కాలము (రోజుల్లో) | దిగుబడి (క్వింటాళ్ళు/ఎకరానికి) |
|---|---|---|
| **వానాకాలంకు అనువైన రకాలు మరియు హైబ్రిడ్‌లు :** | | |
| పాలమూరు జొన్న సి. ఎస్. వి - 31 | 105 - 110 | 13-15 (గింజ) 65-70 (చొప్ప) |
| సి.ఎస్.వి - 15 | 110 | 12-14 (గింజ) 60-65 (చొప్ప) |
| తెలంగాణ జొన్న - 1 సి.ఎస్.వి - 41 | 105 - 110 రోజులు | 12.8-14 (గింజ) 64-66 (చొప్ప) |
| పాలెం పచ్చ జొన్న -1 (పి.వై.పి.యస్ - 2) | 95-105 | 10-12 (గింజ) 50-55 (చొప్ప) |

| రకము / హైబ్రిడ్ | పంట కాలము (రోజుల్లో) | దిగుబడి (క్వింటాళ్ళు/ఎకరానికి) |
|---|---|---|
| **యాసంగికి అనువైన రకాలు మరియు హైబ్రిడ్‌లు :** | | |
| సి.ఎస్.వి. 29 ఆర్ | 115-120 | 10-12 |
| సి.ఎస్.వి 216 ఆర్ | 110-115 | 12-14 |
| సి.ఎస్.హెచ్ -13 | 105-110 | 16-18 |
| సి.ఎస్.హెచ్ -16 | 110 | 16-18 |

**అనువైన నేలలు :** తేలికపాటి ఎర్రచెల్కా నేలలు మరియు తేమను నిలుపుకునే నల్లరేగడి నేలలు అనుకూలం. చౌడు మరియు మురుగు నీరు నిల్వ ఉండే నేలల్లో పంట వేయరాదు.


**విత్తే సమయం :** వానకాలం (వర్షాధారం) జొన్న పంటను జూన్ 1 నుండి జులై 15 వరకు విత్తుకోవచ్చును. యాసంగి పంటను సెప్టెంబర్ రెండో పక్షం నుండి అక్టోబర్ చివరి వారం వరకు విత్తుకోవచ్చును. యాసంగిలో అక్టోబర్ రెండవ పక్షంలోపు విత్తుకుంటే పంట చివరి దశలో బెట్టకు గురికాకుండా ఉంటుంది. నీటి పారుదల సౌకర్యం ఉన్న ప్రదేశాల్లో (తేలిక నేలలు) 3 నుండి 5 (బరువైన నేలలు) 2 నుండి 3 నీటి తడులు ఇవ్వ గల్గితే డిసెంబర్ చివరి వారం వరకు జొన్నను విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** ఎకరానికి 3 నుండి 4 కిలోలు.



**విత్తనశుద్ధి :** మొవ్వు చంపు ఈగ బారి నుండి పంటను రక్షించుకోవడానికి ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థయోమిథాక్సామ్ 30% ఎఫ్.ఎస్ లేదా 12 మి. లీ. ఇమిడాక్లోప్రిడ్ 48 ఎఫ్ఎస్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

**విత్తే దూరం :** ఎద్దుల సహాయంతో నడిచే గొర్రుతో వరుసల మధ్య 45 సెం.మీ. మరియు వరుసల్లో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరంలో విత్తాలి. ఎకరాకు 60,000-74,000 మొక్కలు ఉండాలి.




**ఎరువుల యాజమాన్యం :** తేలికపాటి నేలలు మరియు తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాలకు: విత్తనం చల్లే ముందు హెక్టారుకు 30 కిలోల నత్రజనిని , 40 కిలోల $P_2O_5$ (భాస్వరం), 20 కిలోల $K_2O$ (పొటాష్) మోతాదులో అందించాలి. విత్తిన 30-35 రోజులకు 30 కిలోల నత్రజనిని అందించాలి. మధ్యస్థ-లోతైన నేలలు మరియు అధిక వర్షపాతం ఉన్న ప్రాంతాలకు : హెక్టారుకు 80 కిలోల నత్రజని, హెక్టారుకు 40 కిలోల $P_2O_5$ (భాస్వరం) మరియు హెక్టారుకు 40 కిలోల పొటాష్ చల్లాలి. సగం నత్రజని + పూర్తి $P_2O_5$ (భాస్వరం) మరియు పూర్తి $K_2O$ (పొటాష్) ను విత్తేటప్పుడు మరియు మిగిలిన 50% నత్రజనిని విత్తిన 30 రోజులకు అందించాలి.



**కలుపు నియంత్రణ :** పంట ప్రారంభ దశ నుండి 35 రోజులు వరకు పంటలో కలుపు లేకుండా చూసుకోవాలి. కలుపు మొక్కలను నియంత్రణ చేయడానికి విత్తిన 48 గంటలలోపు అట్రాజిన్ @ 0.5 కిలోల a.i. /ha పిచికారీ చేయడం చాలా ముఖ్యం: చేనులో విత్తిన 20 రోజులకు కలుపు తీయడం మరియు 21 మరియు 40 రోజులకు 2 సార్లు అంతర కృషి చేయాలి.

మొలక శాతం తక్కువగా ఉన్నప్పుడు చేతిలో లాగడం ద్వారా కలుపును నియంత్రించవచ్చు, లేకపోతే సోడియం 2,4-డి @ 1.0 కిలోల a.i./ha పిచికారీ చేయాలి. అంకురోత్పత్తి తరువాత 3 మరియు 5 వారాలలో బ్లేడ్ హూతో రెండుసార్లు అంతర సాగు చేయడం తగినంత గాలిని అందుబాటులో ఉంచడానికి, కలుపు మొక్కలను నియంత్రించడానికి మరియు తేమను కాపాడటానికి సహాయపడుతుంది.

## సిఫారసు చేయబడిన అంతర పంటలు

వానాకాలంలో జొన్న : కంది 4:1 నిష్పత్తిలో వేసుకోవాలి.

## సస్యరక్షణ

| పురుగు/తెగులు పేరు | గుర్తించే లక్షణం | అనుకూల పరిస్థితులు | నివారణ చర్యలు |
|---|---|---|---|
| మొవ్వు తొలుచు ఈగ | ఈ పురుగు ఆశించిన మొక్క మధ్యలోని మొవ్వు ఎండిపోయిచని పోతు ంది. మొవ్వును లాగినపుడు సులువుగా వచ్చి, కుళ్ళి పోయిన వాసన కలిగి ఉంటుంది. | జొన్న పంటను ఆలస్యంగా విత్తనపుడు లేదా విత్తిన వెంబడే వర్షాభావ పరిస్థితులు వస్తే ఈ పురుగు ఎక్కువగా ఆశిస్తుంది. | వానాకాలంలో జొన్నని జూన్ 30లోపు విత్తాలి. కిలో విత్తనానికి థయోమిథాక్సామ్ 3 గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 12 మి.లీ.తో విత్తనశుద్ధి చేయాలి. ఆలస్యంగా విత్తినపుడు కార్బరిల్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |